# దక్షిణం వైపు వాటా

శృంగార కథా మాలిక

దక్షిణం వైపు వాటాలో ఉన్న రావు తలనొప్పిగా తయారయ్యేడు పక్క వాటాలో వున్న పాతికేళ్ల సత్యానికి. 'తలనొప్పి అతనితోనా? తన తల్లితోనా? లేక ఇద్దరితోనా?' అనిపిస్తుంది అప్పుడప్పుడు.

'ఆ రావు పేరు రావని తప్ప ఇంకేమీ తెలియదు. వాడికి బుద్ధి చెప్పాలంటే ఊరూ, పేరూ సరిగ్గా తెలియందే ఏం చేయగలం? అప్పటికీ వెళ్ళి ఇంటాయన్ని అడిగినా లాభం లేకపోయింది. రెండు నెలల అద్దె అడ్వాన్సు ఇచ్చి, నెల మొదటి తారీకునే అద్దె పట్టుకొచ్చి ఇచ్చేస్తూంటే ఇంటాయనకు పేరుతో ఏం పని? వివరాలు ఏమీ తెలియవన్నాడు.

కొత్తలో పేరడిగితే 'రావు' అన్నాడు. 'పూర్తి పేరు?' అని అడిగితే 'అనవసరం' అన్నాడు. రోజూ టంచన్‌గా పదిన్నరకు వచ్చి, సాయంత్రం ఆరు గంటలకు వెళ్ళిపోతుంటాడు. ఫామిలీ ఊళ్లోనే వేరే చోట ఉందేమో! ఒక్కడూ అంతసేపూ ఇంట్లో లోపల గడియవేసుకొని ఎలా కూచుంటాడో! ఎవరినీ పలకరించడు, మాట్లాడడు. ఎవర్నైనా ఆడవాళ్లను తెచ్చుకుంటున్నాడేమోనని తన భార్యనడిగి చూసాడు. లేదుట. ఎప్పుడైనా మంచినీళ్లు కావాలని అడుగుతాట్ట. పుస్తకాలు చదువుతూ కూచుంటాట్ట. పెద్ద మనిషిలాగే ఉంటాడు. 'పోనీలే, మనకేం పోయింది?' అని ఊరుకుంటే ఈ మధ్యే గొడవ తెచ్చిపెట్టాడు. ఈ సమస్య వెలాగైనా పరిష్కరించాలి' అనుకొన్నాడు సత్యం.

సత్యానికి తెలియదు కానీ రావు ఓ ఆఫీసులో పనిచేసే వాడు– ప్రస్తుతం సస్పెండై వున్నాడు– కక్కుర్తిపడి కాస్త లంచం పట్టినందుకు. ఆఫీసులో ఎంక్వైరీ నత్తనడక నడుస్తోంది కానీ ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఎంక్వైరీలు మాత్రం జోరుగా సాగాయి. ఓ వారం రోజులు ఆఫీసు కెళ్లక పోయేవరికి. అందరికీ చెప్పకొని అల్లరి పాలవడంకంటే, ఊళ్లోనే వేరే లొకాలిటీలో ఓ గది అద్దెకు తీసుకొని ఆఫీసు టైమంతా అక్కడ గడిపి వస్తే ఎవరికీ తెలియదు కదాని ఈ ఇంట్లో దక్షిణం వైపు వాటా తీసుకొన్నాడు రావు. తన అసలు పేరూ, వివరాలూ తెలిస్తే ఆ నోటా ఈ నోటా విషయం బయటకు పొక్కి తన వీథిలో వాళ్లకు తెలుస్తుందేమోనని దడిసి ఈ ఇంట్లో ఎవరికంటా పడకుండా గుట్టుగా కాలక్షేపం చేస్తున్నాడు.

'ఈ మనిషి అసలు సంగతేమిటో తెలుసుకొంటేగానీ నాకు నిద్ర పట్టదు' అనుకొంది సత్యం తల్లి విశాలాక్షి. అప్పటికి పది రోజుల క్రితమే ఆవిడ కొడుకు కొత్త కాపురం చూడడానికి బెంగుళూరు నుండి వచ్చింది. అక్కడ తనూ, భర్త పెద్ద కొడుకు దగ్గర ఉంటున్నారు. చిన్న కొడుకు మెడికల్ రిప్రజెంటేటివ్ కావడంతో అతను బయట టూర్లకెళ్ళినప్పుడు కొత్త కోడలు బెంగపెట్టుకోకుండా సాయంగా ఉండడానికి వచ్చిందావిడ. 'ఎవరెలా పోయినా తన జోలికి రానంత వరకూ పట్టించుకోకూడదు' అని ఆమె వివేకం హెచ్చరించింది. 'అతను కోడలితో మాట్లాడుతుండగా తను చూసింది. కొడుకుదా టూర్ల ఉద్యోగం! కోడలు తప్పుదారిన పడిపోకుండా చూసుకోవలసిన బాధ్యత తనపై ఉంది కాబట్టే అతని గురించి వాకబు చేస్తోంది' అని తనకు తాను నచ్చ చెప్పకుంది.

'ఇది తనకు ఉబుసుపోక చేసే పనే. లేకపోతే కోడలు–ఇరవై రెండేళ్ల చిన్నపిల్ల' అతని వలలో పడుతుందా?... ఏమో! ఎవరు చూడొచ్చారు? అతనూ ముసలాడు కాదు. తన వయసుంటుందేమో! మహా అయితే ఒకటి, రెండేళ్ళు అటూ, ఇటూ. నలభై అయిదు ఉంటాయేమో! గట్టి శరీరంలా అనిపిస్తుంది. ఖర్మకాలితే కోడలు అతనంటే మోజు పడవచ్చు. తన కొడుకుని చూడబోతే మెతగ్గా ఉంటాడు మరి. కోడలికీ ఆ రావుకీ ఏమీ లేకపోతే మరీ మంచిది కానీ ఏమీ లేదని ముందు తేల్చుకోవాలి కదా!"

కోడలి నడిగింది– 'అతనితో పనేముందని'.

"రెండు వాటాల మధ్యనున్న తలుపు కొట్టి తెరవమంటారాయన. రెండ్రోజులకోసారి మంచి నీళ్లు బిందెలో పట్టి ఇమ్మంటారు. ఆయన దగ్గర పుస్తకాలు చాలా ఉంటాయి. అడిగి తీసుకొని చదివి ఇచ్చేస్తూంటాను. చాలా మంచాయన" అంది కోడలు.



"ఆసలు మంచినీళ్ళు ఇవ్వడం ఎందుకు? పుస్త కాలు పుచ్చుకోవడం ఎందుకు?"

"ఎవ్వడైనా కావాలంటే సాయం చేస్తారు. ఓసారి గాస్ లీక్ అవుతూంటే బాగుచేసి పెట్టారు. ఇంకో సారి బయటనుంచి కిరోసిన్ తెచ్చిపెట్టారు. ఈయన నెలకు ఇరవై రోజులు ఊళ్లోనే ఉండరు. ఇరుగు పొరుగుతో మంచిగా ఉండకపోతే ఎలా? అవతలి వాటా వాళ్ళను సాయం అడుగుదామంటే మర్నాటికల్లా అరువులకోసం తయారవుతారు."

కోడలు అతని దగ్గర తెచ్చుకొన్న పుస్తకాలు పరీక్షగా చూసింది విశాలాక్షి. మంచి పుస్తకాలే. మర్యాదస్తుడేనేమో. అయినా తన జాగ్రత్తలో తనుండడం మంచిది. మర్నాడు అతను కోడల్ని పిలుస్తూంటే తనని ఉండమన్చెప్పి తను వెళ్ళింది. బిందె ఒకటి ఇచ్చి మంచినీళ్ళు కావాలన్నాడు. నీళ్ళు నింపి బిందె పట్టుకొని అతని గదిలోకి వెళ్ళింది.

ఓ మూల చాప, దిండు వున్నాయి. బల్ల, కుర్చీ, బల్లమీద పుస్తకాలు, యాష్ట్రే, కొంకెమీద పాంటు చొక్కా. ఒంటిమీద పైజమా బనీను. తను అతని గది పరీక్షగా చూస్తుండగా ఈ లోవుల అతను తనని ఇంకా పరీక్షగా చూడడం గమనించింది. చటుక్కున పైట సర్దుకుంది. ఆ వేళ పల్చటి చీర వేసుకొంది. పైటకూడా ఒంటి పొర చటుక్కున ఇంటికొచ్చిపడింది.

ఒక్కసారిగా సిగ్గు ముంచుకొచ్చింది విశాలాక్షికి. 'తన గురించి ఏమనుకొన్నాడో! ఛ, వద్దంటూంటే పెద్ద కోడలు పండక్కి పెట్టింది— ఈ చీర. 'ఈ రోజుల్లో మీ కంటె పెద్దవాళ్ళుకూడా వేసుకుంటున్నారు. ఇలాటి చీరలు' అంటూ. నిజానికి త్వరగా పెళ్ళయిపోవడంవలన పిల్లలు గబ గబా ఎదిగి వచ్చారు కానీ తనలో ముసలి తనం




రాలేదు. చెంపల దగ్గర కాస్త జుట్టు తెల్లబడింది కానీ ఒళ్లు ఎక్కడా పడలలేదు. తన అందం చెక్కు చెదరలేదు. అంగసౌష్టవంలో మార్పులేదు. తన భర్త తనకంటె పదిహేనేళ్లు పెద్దవాడవడంతో అంతా ఆయన్ని తాతయ్యగారనీ, ఆయనతోబాటు తననీ నాయనమ్మగారనీ అనడంతో తనకీ ముసలి దాన్ననే ఫీలింగు వచ్చేసింది. ఇవాళ ఇతని చూపులు హఠాత్తుగా తన ఆడతనాన్ని గుర్తుకు తెచ్చాయి.

మరుసటి రోజు కోడలు సుధ ఫ్రెండ్స్‌తో కలిసి మేట్నీ కెళ్ళింది. విశాలాక్షికి ఓ చిలిపి ఆలోచన వచ్చింది– కోడలు నైట్‌గౌన్ బీరువాలోంచి తీసి తను వేసుకొని అద్దంలో చూసుకొంది. కోడలు పిల్ల సన్నగా ఉంటుంది. తను వేసుకొంటే గౌను పిట పిట లాడుతూ సెక్సీగా కనిపించింది. 'ఈ వేషంలో రావు చూస్తే? నిన్న తను మామూలు డ్రెస్ వేసుకొన్నప్పుడే మిర్రి మిర్రి చూసేదు ఇవాళ ఎలా చూస్తాడో?'

వద్దు వద్దనుకొంటూనే మధ్యనున్న తలుపు తట్టింది. రావు తలుపు తీసి తనను చూసి పక్కకు తప్పుకొన్నాడు. తను లోపలకు వెళ్ళి, 'పుస్త కాలేమైనా ఉంటే తీసుకొందామ'ని అంటూ బల్ల దగ్గరికి వెళ్ళి పుస్తకాలు చూడసాగిది. ఓరగా రావుకేసి చూసింది. రావు నోరు తెరుచుకొని తనకేసి చూస్తున్నాడు నవ్వుకొంది. అతని కళ్లు ఆపాదమస్తకం చూస్తున్నాయి. హఠాత్తుగా బట్టలు విప్పుకొని అతని ఎదురుగా నిలబడినట్లనిపించింది. భయం వేసింది. గుండె వేగంగా కొట్టుకుంది! అది బయటకుకూడా తెలుస్తుందేమో? ఇంకా అసహ్యంగా అనిపిస్తుంది' అని అనిపించగానే ఒళ్లంతా వణికింది. 'పుస్తకం ఏమీ కనబడలేదు' అంటూ ఏదో గొణిగి, తడబడే అడుగులతో వచ్చి ఇంట్లో పడింది.

'తనలో ఇంకా స్పందన ఉందా? ఇటువంటి వాటికి తను అతీతం, ఇవన్నీ దాటి వచ్చేసింది' అనుకొంది. ఆ ధైర్యంతోనే కదా అతన్ని ఊరించడానికి వెళ్ళింది. జరిగిందేమిటి? ఇంకా తనలో ఆడతనం పోలేదన్నమాట. కోడలికి బుద్ధి చెప్పబోయి తనే ఇరుక్కుపోతుందేమో! ఇక ఛస్తే అటు వెళ్లకూడదు. అతన్ని ఆటపట్టించబోయే ప్రయత్నంలో తనే ఆట బొమ్మ కాకూడదు.'

విశాలాక్షి వారం రోజుల పాటు అతనివేపు కన్నెత్తి కూడా చూడలేదు. కోడలే అతనికి కావలసినవన్నీ ఇచ్చేది. కానీ ఆ రోజు కోడలు ఇంట్లోకి రాకూడదు. అతనికి మంచినీళ్ళివ్వడానికి తనే వెళ్ళింది. బిందె అతని చేతికిచ్చి వచ్చేయవచ్చు. అయినా అతని గదిలోకి వెళ్ళ బుద్ధేసింది. 'ఆ మాత్రం నిగ్రహం లేకపోతే ఎలా?' అని తనకి తాను వచ్చచెప్పుకుంది. గదిలోకి వెళ్ళాక ఏమనాలో తోచక 'పుస్తకాలు కొత్తవేమైనా వచ్చాయా?' అంటూ బల్ల దగ్గరకు వెళ్ళింది. పుస్తకాలు వెతుకుతూ యధాలా




పంగా సారుగు లాగింది. గుండె ఝల్లు మంది. నైట్ గౌన్ వేసుకున్న తన బొమ్మ! రావే గీసివ ట్టున్నాడు. చాలా అందంగా, అతి శృంగారంగా అత్యంత మనోహరంగా ఉంది. 'అబ్బ' అనుకుని అతనికేసి చూసింది. అతను చప్పున తన దగ్గరకు వచ్చి బొమ్మ లాక్కోబోయాడు.

"ఎవరైనా చూస్తే?" అంది కోపంగా.

"ఎవరూ చూడరు. ఎవరూ వచ్చి బల్ల సొరుగు లాగరు"

"పరాయి ఆడవాళ్ళ బొమ్మలు గీయడం మర్యాద కాదు. ఇలా ఇచ్చేయండి చింపేస్తాను" అంది కోపంగా.

అతను బెదిరిపోయాడు. మారు మాట్లాడకుండా చేతికిచ్చేశాడు. చీర చెంగులో దాచుకుని ఇంటికి తెచ్చుకుని పెట్టెలో దాచుకుంది. తీరిక దొరికిన ప్పుడల్లా దాన్ని చూసి మురవడమే పని!

నాలుగో రోజున అతను తనను పిలిచాడు. కోడలు పెరట్లో వడియాలు పెడుతోంది.

"ఆ బొమ్మ చింపేశారా?"

"ఏం! ఎందుకు? చింపేశాను"

"చింపకపోతే నాకిచ్చేయండి. నాకెంతో ఇష్టమైన బొమ్మ అది. ప్లీజ్... ఎవరికీ చూపించను. ఒట్టు" అతనిలో మార్పు తమాషాగా ఉంది.

నవ్వుకొంది. "ఇంకా అంతకంటే మంచి బొమ్మ వేసి ఇస్తే. ఇది ఇచ్చేస్తా" అంది.

"కొన్ని క్షణాలు మిమ్మల్ని చూసి వేసిన బొమ్మ అది. ఇంకా బాగా వేయాలంటే మీరు నా ఎదురుగా కాస్సేపు కూచుంటేనే వేయగలను" అన్నాడు ఉత్సాహంగా.

"అది అయ్యే పని కాదు. అందుచేత ఈ బొమ్మ మీకివ్వను" అని తను లోపలికెళ్ళిపోయింది.

రెండ్రోజుల తర్వాత సుధ తండ్రికి ఏక్సిడెంటయి నట్టు కబురు వచ్చింది. సుధ పుట్టింటికి వెళ్ళింది హడావుడిగా. కొడుకు టూర్లో ఉన్నాడు. ఇంట్లో తనొక్కత్తే.

విశాలాక్షి ఆలోచనలో పడింది. 'తను బొమ్మ గీయించుకుంటే, నష్టమేముంది? ఫొటోగ్రాఫరు ఎదుట నిల్చోటం లేదా? ఇదీ అలాగే. ఎటొచ్చీ కాస్సేపు ఎక్కువ. తన అందం గురించి అందరూ మర్చిపోయిన ఇన్నాళ్ళకి ఇతను తనను అందగత్తెగా గుర్తించి బొమ్మ వేస్తానంటున్నాడు. తను జీవితంలో అన్నీ చూసేసినది. రేపో మాపో నాయనమ్మ కాబోతున్నది. అతని ఎదురుగా గంటా, గంటన్నర కూచున్నంత మాత్రాన అతనంటే మోహపడిపోతుందా? అసంభవం. అతను మాత్రం? తనంటే మోహపడుతున్నట్టు ప్రవర్తించటం లేదే! ఒక అందమైన వస్తువుని చూసినట్టు మాత్రమే చూస్తున్నాడు. స్వంతం చేసుకోవాలని ఆరాట పడటం లేదు; అసభ్యంగా ప్రవర్తించటం లేదు. ఒక ఫ్లవర్‌వాజ్‌నీ, పిల్లి పిల్లను చూస్తే కూడా ఇలాగే ప్రవర్తిస్తాడేమో!

ఆ రోజు తనే రావు దగ్గరికి వెళ్లింది, "బొమ్మ వేస్తానన్నారు కదా, అలాగే కానివ్వండి, కానీ మా వాటా, మీ వాటా మధ్య తలుపు మాత్రం తీసి ఉంచుతాను. మీరభ్యంతర పెట్టకూడదు" అంది.

"తప్పకుండా, దాన్దేముంది" అన్నాడతను విస్సంకోచంగా.

అంత వెంటనే అతనొప్పుకోవడంతో సంజాయిషీ ఇచ్చుకుంది విశాలాక్షి– "ముసల్దాన్నే అనుకోండి– అయినా ఆడదాన్ని కదా! అందుకూ బెరుకు" అంది.

"మీరు ముసలివారెలా అయ్యేరు? మెనోపాజ్ కూడా కాందే! అది అయినా కూడా ముఫలితనం వచ్చినట్టు కాదుగా" అన్నాడు అతను కూల్‌గా.

'అమ్మ! ఎంత పరిశీలనగా చూస్తాడు! అన్నీ గమనిస్తూనే ఉంటాడన్నమాట!' అనుకుని, అతను బొమ్మ వేయడానికి సామాన్లుసర్దుతూంటే "ఇంతకూ మీరేమిటి? డాక్టరా? డ్రాయింగు మేష్టరా? అసలేం చేస్తుంటారు?" అంది.

"అది అవసరం లేదనుకొంటాను" అన్నాడు తలెత్తకుండా.

ఒళ్ళు మండింది. అతను తలెత్తి "మీరలా ముఖం చిట్లిస్తే బొమ్మకి 'సత్యభామ' అని పేరు పెట్టాల్సి వస్తుంది" అన్నాడు.

నవ్వింది విశాలాక్షి.

"నేను ఒక పెద్దమనిషినని తెలుసుకొంటే చాలు.

భార్య, ఇద్దరు పిల్లలూ ఉన్నారు. నా వివరాలు చెప్పకపోడానికి' నా ఇబ్బందులు నాకున్నాయి. అర్థం చేసుకోండి" అన్నాడు తమ వివరణ ఇస్తూ.

విశాలాక్షి 'ఏమయితే మనకెందుకు?' అనుకుని ఊరుకొంది.

బొమ్మ బాగా వచ్చింది. వేరే పోజులో ఇంకొకటి గీయమని విశాలాక్షే అడిగింది. అదయిన తర్వాత మరొకటి.

రావు మహా సంతోషపడ్డాడు. "మీరు పెర్‌ఫెక్ట్ మోడల్. కదలకుండా భలే కూచుంటారు. నేను పెయింటింగు వేసి చాలాకాలమయింది. రేపు ఆ సామాను తెస్తాను. పోర్ట్రైట్ వేయనా రేపు?" అని అడిగేడు.

విశాలాక్షికి అంతా సరదాగా, తమాషాగా ఉంది. మధ్యాహ్నం అతను ఇంటి నుండి తెచ్చుకున్న లంచ్ డబ్బాలోంచి చికెన్ ముక్క ఇస్తానన్నాడు. ముందు వద్దంది కానీ మొహమాటానికి తింది– జీవితంలో మొదటిసారి. నచ్చింది. ఆ తర్వాత అతను కాల్చే సిగరెట్టు పొగ. గదంతా అదే వాసన. ఒక విధమైన మగతనపు వాసన. తన భర్త పొగ తాగడు. ఇదొక వింత అనుభవం. ఒక వెరయిటీ. పెయింటింగుకి సరేనంది.

మర్నాడు పెయింటింగు వేసే ముందు రావు సంకోచిస్తూనే అడిగేడు– 'జాకెట్టు లేకుండా పల్చటి పైట వేసుకోవడానికి అభ్యంతరమా?' అని. అలా అయితే అక్కడున్న వంపుల్లో వెలుగు నీడలు చాలా బాగా చిత్రీకరించవచ్చట. మామూలుగా అయితే విశేషం ఏమీ ఉండదట. సరే కానిమ్మంది.

కానీ మొదలు పెట్టిన అరగంటకు అదోలా అనిపించింది. ఇంకా రెండు రోజులు పడుతుందట. "బొమ్మ వేయడం ఆపేయకూడదా?" అని అడిగింది.

"ఏమీ అనుకోకపోతే, కొద్దిగా విస్కీ తీసుకోండి. బెరుకుపోతుంది" అన్నాడు రావు.

"విస్కీనా? ఏం మాటలండీ అవి?"

"మన్నించాలి. తప్పుగా అనుకోకండి. మీ చేత తాగించేసి, మానభంగం చేసే విలన్లా చూడకండి. నేను పెద్దమనిషిని. ధైర్యంగా ఉండండి" అన్నాడు.

"విస్కీ వద్దులెండి. బొమ్మ వేయించుకుంటాను" అని అంది. ఓ అరగంట పోయాక ఏమనుకుందో "పోనీ ఇవ్వండి, తాగుతాను" అంది.

నిజంగానే అది తాగాక కాస్త సిగ్గు, బెరుకు తగ్గి కుదురుగా కూర్చుంది. అతను తన ఒంటికేసి తదేకంగా చూసి దీక్షగా బొమ్మ వేసుకొంటున్నా ఎబ్బెట్టుగా తోచలేదు.

సాయంత్రం సగం తయారైన బొమ్మ చూస్తే చాలా ముచ్చటవేసింది. రాత్రి కొడుకు దగ్గర్నుంచి ఫోనొచ్చింది. మావగారి విషయం తెలిసి టూరు నుండి అక్కణ్ణుంచి అలాగే మావగారి ఊరు వెళ్ళాట్ట. ఆయన పరిస్థితి అంత బాగా లేదట. ఏదైనా అటూ ఇటూగా ఉంటే ఫోన్ చేసి తనని రమ్మంటాడట.

మర్నాడు విస్కీ తీసుకొనే బొమ్మ వేయించుకోవడానికి కూచుంది. మనస్సు చాలా ఆహ్లాదంగా ఉంది. అతని సిగరెట్టు పొగ, లోపల చికెన్ బిర్యానీ, విస్కీ. బంధాలు తెంపుకుని తిరుగుతున్నట్టనిపించింది. 'జీవితంలో చాలా మిస్సయింది ఇన్నాళ్ళూ' అనుకొంది.

రావు బనీను వేసుకుని లుంగీ కట్టుకున్నాడు. పైకి మడిచి కట్టుకొని ఏకాగ్రతతో బొమ్మ వేస్తున్నాడు. పిక్కలు, తొడలు చాలా బలంగా ఉన్నాయి. తన భర్తకి అరవై ఏళ్ళు ఇప్పటికి వచ్చినా పదిహేను సంవత్సరాల క్రితమే 'వయసు మీద పడిపోయింది' అంటూ పనులన్నీ ఎగ్గొట్టి నీర్సంగా కూర్చునేవాడు. ఏభై సంవత్సరాలకే వాలంటరీ రిటైర్మెంటు తీసుకుని ఇంట్లో ఖాళీగా కూచుని వార్ధక్యాన్ని కొనితెచ్చుకున్నాడు. ఇతను కసరత్తులు చేసిన మనిషిలా ఉన్నాడు. తనలాగే దృఢమైన శరీరం.

విశాలాక్షికి పరీక్షించి చూడాలనిపించింది. చిన్నప్పటి కొంటెతనం తోసుకొచ్చింది. ఒక్కసారిగా పైట కిందకుపడేసింది. రావును చూసి కన్నుకొట్టి కిందకు చూసింది. అతని కదలికకు మనస్ఫూర్తిగా నవ్వుకుంది. చేతిలో బ్రష్ కింద పడేసి రావు ఆమె ఛాతీకేసే చూస్తూ దగ్గరకి వచ్చిన నిలబడ్డాడు. వణుకుతున్న చేతులు పైకి లేపాడు. ఏం చెయ్యాలో తెలియక ఆగిపోయాడు. విశాలాక్షికి మహా ఉత్సాహంగా ఉంది. రావు ఆమెపై విరుచుకుపడ్డాడు. ఒళ్ళంతా నలిపేస్తూ ముద్దులు పెట్టడం మొదలుపెట్టాడు. అంత బలమైన కౌగిలిలో నలగడం ఆమెకి కొత్తగా ఉంది. ప్రతిఘటించలేదు. సహకరించింది.

...గాలికి ఆమె బొమ్మ రెపరెప లాడింది. చాప మీది విశాలాక్షి తహతహలాడింది. ఆ అనుభవం మళ్ళీ కావాలని. కానీ రావుకి టైమయిపోయింది. **'రేపు పొద్దున్న రాగానే మొదలెడదాం' అంటూ లేచి** బట్టలు వేసుకొన్నాడు.

ఆ రాత్రే కొడుకు దగ్గర్నుంచి ఫోనొచ్చింది. వియ్యంకుడు కాస్సేపట్లో పోయేట్టున్నాడు. తను పొద్దున్నే బయల్దేరి పది గంటలకల్లా వస్తే శవం చూడవచ్చు. బెంగుళూరు నుంచి భర్త డైరెక్టుగా వస్తున్నాడు. ఫోన్లో సరేనంది కాని విశాలాక్షికి వెళ్ళాలనిపించలేదు. ఎన్నేళ్ళకో ఈ అనుభవం! వదులుకుని వెళ్ళడమా!? వియ్యంకుడి శవం తను చూడకపోతే కాటికి వెళ్ళదా?

కరువుతీరా మర్నాడు రావుతో గడిపి సాయంత్రం నాలుగ్గంటల బస్సెక్కి రాత్రికి చేరింది. ఆ పాటికి దహనం ముగించుకుని అందరూ ఇళ్ళకు చేరారు. పొద్దున్నే ఎందుకు రాలేదన్నారు అందరూ. కడుపునొప్పని కొందరికీ, బస్సు మిస్సయిందని కొందరికీ చెప్పింది. భర్త తనతో బెంగుళూరు రమ్మన్నాడు.

తండ్రిపోయిన దుఃఖంలో కోడలుండగా వదిలి రావడం మర్యాద కాదం'ది. కర్మలయ్యేదాకా అత్తవారింట్లో ఉండమన్నాడు కొడుకు. 'మీరుండండి. నేనుంటే బాగుండదు. అదీకాక ఇల్లు కనిపెట్టుకుని ఉండకపోతే లాభం లేదు' అంటూ తిరిగొచ్చేసింది. రావుతో కలిసి, అదివరకెన్నడూ చవిచూడని అనుభవాలూ, అనుభూతులూ పొందసాగింది.

కోడలు సుధకి పుట్టింటి నుంచి వచ్చిన వారం రోజులకే అంతా అర్థమయిపోయింది. ప్రతిరోజూ మధ్యాహ్నం అత్తగారికి పక్కింట్లో రెండు గంటలపాటు పనేమిటి? టూరు నుంచి మొగుడు రాగానే చెప్పింది.

"నీరసం, నీరసం అంటూ మీ దగ్గర బలానికి టాబ్లెట్లూ, టానిక్కులూ తీసుకొంటుందావిడ. నీరసం ఎందుకొస్తోందో తెలుసా? ఆ వయసులో కాని వేషాలు వేస్తే ఏమవుతుంది? కాళ్ళు లాగుతాయి. జబ్బులూ గుంజుతాయి."

సత్యం నమ్మలేదు ముందు. ఒక రోజు మధ్యాహ్నం వాటాల మధ్య తలుపుకి చెవి ఆన్చి విన్నాడు.




(తరువాయి 72వ పేజీలో)

## 47వ పేజీ తరువాయి

"మీ హృదయం నాకిచ్చేశారు కదా. హార్ట్ లేకుండా మీకు ఆర్ట్ ఎక్కణ్ణుంచి వస్తోందింకా?" అంటోంది తల్లి.

"అందుకనే నీ హార్టు తీసుకుందామని ఇందాకటి నుంచీ ఇక్కడ వెతుకుతున్నా" రావు అన్నాడు చిలిపిగా.

"అబ్బ! ఏం తెలివి! మా బుచ్చిబాబుకి" అంటూ తల్లి అతన్ని ముద్దులాడిన చప్పళ్ళు వినబడ్డాయి. భరించలేకపోయాడు సత్యం.

ఆవేళ సాయంత్రమే తల్లితో చెప్పాడు– "నాన్నగారు నిన్ను• వెంటనే బెంగుళూరు రమ్మన్నారు. ఒంట్లో బాగుండలేదట"

"ఆయనకెప్పుడూ ఏదో ఒకటి వస్తూనే ఉంటుంది. కోడలి చేత చేయించుకోమను"


"అమ్మా, నలుగురూ ఏమనుకొంటారో ఆలోచించి చూడు"

"నా బాధ్యతల్లో ఏం లోపం చేశాన్రా? పిల్లల్ని కని పెంచి పెద్ద చేశాను. ఇప్పుడు నేనెలా ఉంటే ఎవడికేం కష్టం? ఇన్నాళ్ళూ ఇంకొకళ్ళ గురించి బతికాను. ఇప్పుడు నాగురించి ఆలోచించుకుంటే పడి ఏడవడం ఎందుకు?"

"ఈ వయసులో ఇలా వేషాలు..."

"ఒరే, నీకు గుర్తుందా? నువ్వు కాలేజీలో చదివేటప్పుడు పనిపిల్లను పాడు చేస్తూ కంటబడ్డావు 'ఏమిట్రా ఇది' అంటే 'ఓ వయస్సు వచ్చాక ఇటువంటివి ఒకరి నొకరు అడక్కూడదమ్మా' అని సమాధానం చెప్పావు!' అంటూ విశాలాక్షి వెళ్లిపోయింది అక్కణ్ణుంచి. తన ధోరణి మార్చుకోలేదు. 'ఎవరేమనుకొన్నా లెక్కలేద'న్నట్టు ప్రవర్తిస్తోంది.

సత్యానికి రావు తలనొప్పిగానే ఉన్నాడు. అమ్మ గుర్తు చేసిన సంఘటన జరిగిన తర్వాత తనకి 'ఇన్ఫెక్షన్' వచ్చింది. భయం వేసి ఆలాంటివి




మానుకున్నాడు. ఇప్పుడు తల్లి ఎలా మానుతుంది?

విశాలాక్షికి గాభరాగా ఉంది వెల తప్పింది. కొంపదీసి కడుపో, కాలో కాదు కదా! రావుని అడిగింది. అతను ఫ్యామిలీ ప్లానింగు ఆపరేషను చేయించుకోలేదట. భార్య చేయించుకొందట. పరిస్థితి చెప్పింది. కంగారుపడకుండా, ఓ వారం వెయిట్ చేసి చూద్దామన్నాడు.

వారమయినా పీరియడ్స్ రాలేదు. గర్భం వచ్చిందేమో! ఈ వయస్సులో కూడా గర్భం వచ్చిన వాళ్ళు తనకు తెలుసు. అబార్షన్ చేయించుకోవాలి. రావునడిగింది. చేయించుకోమన్నాడు. వెంట రమ్మంటే కుదరదన్నాడు.

ఈ ఊరా తనకి కొత్త! కొడుకుని వెంటబెట్టుకుని ఇటువంటి వాటికి ఎలా వెడుతుంది? ఇన్నాళ్ళూ ఇలాటి సంబంధం ఉందేమోనని అనుమానించడం లేదు. ఇలా కడుపొస్తే ఏం జరిగిందో గారంటీగా తెలిసిపోయినట్టే కదా! కొడుకెళ్ళి కోడలికి చెప్తే? కోడలి ద్వారా వియ్యాలవారికీ, అందరికీ తెలిసిపోదూ?

ఇవన్నీ చెప్పి రావుని బతిమాలింది తనే డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళాలని. రావు ససేమిరా కుదరదన్నాడు. బయటకు రావడానికి వీలుపడదట. కావాలంటే గచ్చాకు, పుచ్చాకు మందు పట్టుకొచ్చి ఇస్తానన్నాడు అసహ్యం వేసింది. బాధ్యత లేనివాడు. సుఖం పొందినంత కాలం పొంది. ఇప్పుడిలాగ...

తల్లిని బెంగుళూరు రైలెక్కించి వస్తూ సత్యం తృప్తిగా నిట్టూర్చాడు. బలానికి టాబ్లెట్లతో బాటు తల్లికి తనిచ్చిన బహిష్టు ఆపే టాబ్లెట్లు పనిచేసినందుకు.

ఇదీ రావు కథ. ఆర్నెల్ల తర్వాత వచ్చి చూస్తే రీటా కనబడింది.

●

## (ఈ వారం కథ)
## 12వ పేజీ తరువాయి

హైందవి గుండె ఒక్కసారి ఆగి కొట్టుకుంది.

"ఏదైనా విషయంలో మీ అమ్మగారూ, నేనూ ఘర్షణపడాల్సి వచ్చిందనుకోండి. మీ నాన్నగారు కూడా మీ అమ్మగార్నే సమర్థించారనుకోండి. అప్పుడు మీరేం చేస్తారో తెల్సుకోవాలని వుంది" అంది హైందవి.

మందహాసం చేస్తూ అన్నాడు గౌతమ్ "తల్లా? పెళ్ళామా? సమస్య ఈనాటిది కాదు. నిన్నమొన్నటివరకు మా బామ్మ బ్రతికేవుంది. కానీ మా అమ్మా, బామ్మా ఏనాడూ ఘర్షణ పడగా నేను చూడలేదు. అంటే ఆటువంటి పరిస్థితులు మా ఇంట్లో ఏనాడూ ఏర్పడలేదు.

తల్లా? పెళ్ళామా? అనే ప్రశ్న నెదుర్కోవలసిన అవసరం మా నాన్నగారికేనాడూ రాలేదు. నేనాయన కొడుకునే కనుక నా జీవితమూ ఆలాగే గడిచిపోతుందన్న విశ్వాసం నాకుంది."

ముచ్చటగా అతడివైపు చూస్తూ అంది హైందవి "స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం వుండాలని వాదించేవారిలో నేనూ ఒకదాన్ని. మన పెళ్ళయ్యాక నేను ఉద్యోగంలో చేరితే మీకు గాని, మీ అమ్మా, నాన్నలగ్గానీ అభ్యంతరం వుండే అవకాశం ఏమైనా వుందా?"

గట్టిగా నవ్వి అన్నాడు గౌతమ్ "వెరీ సింపుల్ అండ్ సిల్లీ క్వశ్చన్! ఉడుక్కోకండి. నాకు ఊహ తెలిసినప్పటినుంచి నాకూ, మా నాన్నగారికి పాకెట్ మనీ మా అమ్మే ఇస్తూ వచ్చింది.

ఆరవ తరగతి వరకు మాత్రమే చదువుకున్న మా అమ్మ– ఏనాడూ ఆర్థికంగా తాను అస్వతంత్రురాలినని భావించినట్టుగా నాకు గుర్తులేదు. బహుశః మన పెళ్ళయ్యాక నాకూ, మా నాన్నగారికీ పాకెట్ మనీ మీరే ఇవ్వవలసి రావచ్చు.

ఇహ ఉద్యోగమంటారా? అది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. మీకు చేయాలని వుంటే చేయొచ్చు. ఎప్పుడైనా మానేయాలని వుంటే మానేయొచ్చు. ఆ విషయంలో నానుంచి గానీ, మా అమ్మానాన్నల నుంచి గానీ ఎటువంటి ఆంక్షలూ వుండవని నా హామీ"

హైందవి మనసులో ఆ క్షణంలో చెలరేగిన ఆనందపు తుఫాను కనిపెట్ట గలిగిన సాధనం ఇంతవరకు కనిపెట్టబడలేదు.

"మీ వ్యక్తిత్వం నాకు బాగా నచ్చింది గౌతమ్!" అంది హైందవి మనఃస్ఫూర్తిగా.

"నా నిర్ణయం ఇప్పుడే చెప్పితీరాలంటారా?" అన్నాడు గౌతమ్.

'ఇంకా మీ నిర్ణయం చెప్పేదేవుందీ?' అన్నట్టు ఆయోమయంగా చూసింది హైందవి.

మాట్లాడకుండా లేచి నిలబడి, పాంట్ కంటిన ఇసుకను దులుపుకుంటూ తన చేతినామెవైపు చాపాడు గౌతమ్.

--- 0 ---